
2లో

## జంకె వెంకటరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అన్నా


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఫిబ్రవరి : 14 బుధవారం సంపుటి : 28 సంచిక : 34


# పల్లెల్లో ఫ్యాన్ గిరగిరా తిరగడం కష్టమేనా?



## - ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఎవరికి దక్కేనో?

(అగ్ని న్యూస్ ప్రతినిధి, మార్కాపురం) ప్రకాశం జిల్లాలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక గాలులు వీస్తున్నాయా? ముఖ్యంగా తమకు బాగా బలం ఉందని చెప్పుకుంటున్న పల్లెల్లో ఫ్యాన్ గాలి ప్రభంజనం సృష్టిస్తుందా? ఇప్పుడు ఎక్కడ చూసినా అదే చర్చ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేల వ్యవహార శైలి పట్ల కాస్త నిస్తేజంగా ఉన్న జనం వచ్చే ఎన్నికల్లో తమ ఓటును ఎవరికి అనుకూలంగా వేయనున్నారు? ప్రభుత్వ వ్యతిరేక ఓటు సాలీడుగా తెలుగుదేశం పార్టీకే దక్కుతుందా? అలా జరిగితే పర్సెంటేజ్ ఆఫ్ ఓట్లు ఎవరి కొంప ముంచనున్నాయనే విషయం ఇప్పుడిప్పుడే ఇతమిద్దంగా చెప్పలేకపోయినప్పటికీ, భవిష్యత్తులో అనేక పరిణామాల ఆధారంగా ఫలితాలు ఎలా ఉంటాయో చెప్పొచ్చు. జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల గ్రాఫ్ బాగానే ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన జనం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయులు, ఆర్టీసీ కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు ఇలా ప్రభుత్వ ఉద్యోగులు, అలాగే సర్పంచులు, ట్యాంకర్ల కాంట్రాక్టర్లు, జగన్మోహన్ రెడ్డికి ఓటమి రుచి చూపించాలని చూస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పల్లెల్లో ఫ్యాన్ గిరగిరా తిరగడం కష్టమేనా అనే అనుమానం రోజు రోజుకు బలపడుతుంది. అభ్యర్థులు అందుబాటులో ఉన్నా, ప్రభుత్వ వ్యవహార శైలి పట్ల జనం విసిగి వేసారి పోతున్నట్టు తెలుస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు అటుఇటు గా ఉన్నా, జగన్నామ స్మరణ నియోజకవర్గాల్లో మార్మోగిపోతోంది. ముఖ్యంగా పల్లెల్లో జనం జగన్ కు నీరాజనం పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. కొన్ని ప్రాంతాల్లో మాత్రం సీన్ రివర్స్ అవుతుంది అనే లెక్కలు కనిపిస్తున్నాయి. మొత్తానికి పల్లెల్లో ఫ్యాన్ గిరగిరా తిరిగితేనే జగన్ కు కుర్చీ దక్కుతుంది. మరి జగన్ వీరాభిమానులు ఎలా వ్యవహరిస్తారు, ఎవరిని అందలం ఎక్కిస్తారు అనేది వేచి చూడాల్సిందే.

## 2 వా వార్డులో భవిషత్ గ్యారంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,పొదిలి: కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో పొదిలి పట్టణం లో 2 వ వార్డ్ లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్సిక్స్ పథకాల గురించి వివరించారు. నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు చంద్రబాబు నాయుడు పెట్టిందే పేరు అనీ అక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబునాయుడును ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని తెలిపిన తెలుగు దేశం నాయకులు తెలిపారు. భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బాలినేని తో సమావేశమైన జంకె



అగ్ని న్యూస్, ఒంగోలు: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ని, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 2లో

## క్లబ్ రోడ్... నో వే...ఓన్లీ పార్కింగ్




అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డులో వాహనాలు నిత్యం పార్కింగ్ చేస్తుండటంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.క్లబ్ రోడ్డులో కుడి వైపు, ఎడమ వైపు ప్రైవేట్ వాహనాలు పార్కింగ్ చేయటంతో రోడ్డు పై ప్రయాణం చేసే వాహన దారులకు, టూ వీలర్ ప్రయాణికులకు, ప్రజలకు ఆటం కంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి లో వాహనాలు పార్కింగ్ చేయటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని వాహనాలు అయితే నెలలతరబడి అక్కడే పార్కింగ్ చేసి వదిలి వెళ్ళటం గమనార్హం. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి క్లబ్ రోడ్డులో పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించే విధంగాచర్యలు తీసుకోవాలని, ఇక పై అక్కడ ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకువాలని గిద్దలూరు పట్టణ ప్రజలు కోరుచున్నారు.

### డిఎస్పి ని కలిసిన
## బీజేపీ నాయకులు




అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం డియస్పి గా నూతనంగా వచ్చిన బాల సుందరరావును బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురంలో ట్రాఫిక్ సమస్య, మార్కాపురం ప్రాంతం లో ఉన్న వివిధ సమస్యలను వారితో చర్చించడం జరిగింది. ది ఎస్ పి నీ కలిసిన వారిలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ నెంబర్ శాసనాల సరోజినీ, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి, జిల్లా ట్రెజరర్ కొప్పరపు రామ్ నాథ్, మండల అధ్యక్షులు వేణుగోపాల్ తదితరులున్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :



## జంకె వెంకటరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్,మార్కాపురం:ఎపిఐఐసి చైర్మన్ గా నియమితులైన వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి కి గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు శుభాకాంక్షలుతెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ చైర్మన్ గా జంకె వెంకటరెడ్డి ని నియమించడం పట్ల అన్నా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ కాలనీలో గల జంకె స్వగృహంలో మంగళవారం జంకె వెంకటరెడ్డి ని కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, నాయకులు తిరుపతి రెడ్డి, రామడుగు రమేష్ తడికమళ్ళ బాలుడు, నాగరాజప్ప గౌడ్, బొగ్గు సుబ్బారెడ్డి, రామడుగు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బాలినేని తో సమావేశమైన జంకె

ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఒంగోలు లో బాలినేనిని కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తనకు ఎపిఐఐసి చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు బాలినేని శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన దిగుబడి సాధ్యం
### - రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి




అగ్ని న్యూస్,మార్కాపురం: సమగ్ర యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన దిగుబడి సాధ్యమని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె అన్నపూర్ణ తెలిపారు.సబ్ డివిజన్ కి సంబంధించిన ఐదు మండలాలు మార్కాపురం, తర్లుపాడు, కంభం ,అర్ధవీడు,పెద్దారవీడు రైతులకు, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో మంగళవారం ముఖాముఖి కార్యక్రమాన్ని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె అన్నపూర్ణ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నపూర్ణ మాట్లాడుతూ రైతులు వారు పండించే పంటలలో వచ్చే సమస్యల గురించి వివరించి శాస్త్రవేత్తల సలహాలు పాటించి సుస్థిర వ్యవసాయం చేయుటకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అలాగే భూసార పరీక్షలు చేయించుకొనుటకు సమగ్ర పోషక యాజమాన్య, సమగ్ర పురుగుల యాజమాన్య పద్ధతుల ద్వారా నాణ్యమైన ఉత్పత్తి దిగుబడి తీసుకోవడమే కాక పంట సాగు ఖర్చు తగ్గించవచ్చని తెలిపారు.దర్శి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఎల్ రాజేష్ చౌదరి రైతులు అడిగిన సమస్యల గురించి వాటిని అధికమించే పద్ధతుల గురించి వివరించారు. కంది పంట లో వచ్చే గూడ పురుగు ,ఎండు తెగులు ,పత్తి పంటలో వచ్చే గులాబీ రంగు పురుగు సమగ్ర యాజమాన్య పద్ధతులు ,మిరపలో నల్ల తామర, వైరస్ తెగులు నివారణ చర్యలు మినుములో వచ్చే పురుగులు తెగుళ్లు వాటి నివారణ చర్యలు శనగలో యాజమాన్య పద్ధతులు కలుపు నివారణ వంటి విషయాలు గురించి తెలిపారు.మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి రైతులతో శాస్త్రవేత్తల కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం అని మార్కాపురంలోని ఐదు మండలాల రైతులకు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తర్లుపాడు, కంభం ,పెద్దారవీడు వ్యవసాయ అధికారులు ,జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు ఐదు మండలాల రైతులు పాల్గొన్నారు.





## గంజాయి చాక్లెట్స్ స్వాధీనం

అగ్ని న్యూస్, చీమకుర్తి: చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సి ఐ మారయ్య బాబు హెచ్చరించారు.జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి అదేశాల మేరకు అదనపు ఎస్పీ నాగేశ్వరావు నేతృత్వంలో చీమకుర్తి మండలం బూదవాడ గ్రామంలో బీహార్ వాసి రమేష్ సహానీ దగ్గర నుంచి 540 గంజాయి చాక్లెట్లు (3.480 గ్రాములు) సుమారు 10 వేల రూపాయిలు విలువ కలిగిన చాక్లెట్‌లను ఎస్ఈబి సిఐ మారయ్య బాబు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా  చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం తప్పవని ఈ సందర్బంగా సిఐ మారయ్య బాబు తనదైన శైలిలో హెచ్చరించారు. సమీపంలో ఉన్న క్వారీలలో పని చేసే వారినే టార్గెట్ చేసుకునే ఇలాంటి వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, ఇలాంటి వాటికి సంబందించి వివరాలను ఎస్ఈబి అధికారులకు తెలియజేస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ రైడ్స్ లో ఎస్ఐ వినితా రెడ్డి, హెడ్ యూసఫ్ షరీఫ్, కానిస్టేబుల్ రామిరెడ్డి, బాలసుబ్బయ్య, సురేష్, శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ ను ఘనంగా సన్మానించిన వీఆర్ఏలు



అగ్ని న్యూస్,పెద్దారవీడు: గ్రామాలలో విఆర్ఏ ల పాత్ర కీలకమని తహశీల్దార్ కే దాసు పేర్కొన్నారు. నూతన తహసిల్దార్ గా కే .దాస్ భాధ్యతలు  స్వీకరించిన విషయం విధేయతమే. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.దాస్ ను, గ్రామ వీఆర్ఏలు కలిసి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో కే. దాస్  వీఆర్ఏ లతో మాట్లాడుతూ  ప్రభుత్వం అమలు పరిచే సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి చేరువయ్యేట్లు చూడాలని, అలాగే పారదర్శంగా నిర్వహించాలని  అన్నారు. వృత్తి రిత్యా మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా నాకు తెలియజేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజేష్ , సానికవరం విఆర్ఓ యోగేష్, మండలంలోని విఆర్ఓ లు, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# 16 న జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయండి



అగ్ని న్యూస్, మార్కాపురం:ఉభయ  రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 16వ తేదీ గ్రామీణ భారత బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చాయి.ఈ సమావేశానికి రైతు సంఘం నాయకులు  అందే నాసరయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వారు చేపట్టినటువంటి దుర్మార్గపు పద్ధతులను తిప్పి కొట్టడానికి  16వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులకు 50 శాతం రుణ సదుపాయాలను, మద్దతు ధరలను, ప్రకటించలేదన్నారు. నాలుగో లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక వర్గాన్ని వీధిన పడేశారన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రోజువారీగా 600 రూపాయలు ఇస్తూ, 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సవరణ బిల్లులను,  స్మార్ట్ మీటర్లను పెట్టే పద్ధతిని మానుకోవాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు కావలసిన నిధులను కేటాయించి నిర్వాసితులను ఆదుకోవాలని ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని, అడవి హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి అనే ఆలోచనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో జామాయి, సుబాబుల పంటలకు మద్దతు ధరను ప్రకటించాలని ఈ సందర్భంగా జరిగేటటువంటి సమ్మెలో గ్రామీణ బందులో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు డిమాండ్ చేశారు.సంయుక్త కిసాన్ మోక్ష నాయకులు చుండూరు రంగారావు పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగానికి ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకొని రైతులకు అవసరమైనటువంటి మద్దతు ధరను ప్రకటించాలని,  రైతు చట్టాలను మార్పు చేసేటువంటి ఆలోచనను మానుకోవాలని డిమాండ్‌చేశారు.ఉత్తరాది రాష్ట్రాల్లో రైతులకు నష్టపరిచేటువంటి చట్టాలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని వారు పేర్కొన్నారు.పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మోసపూరితమైన మాటలు చెప్పుకుంటూ రైతాంగానికి ప్రజలకు చేసిందేమీ లేదని ఈప్రాంత ప్రజలను మోసం చేయడం తప్ప ఏ రకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని వారు డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కరువు సహాయక చర్యలు చేపట్టాలని, వెనుకబడిన జిల్లాగా ప్రకటించి అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.  వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాల నాగయ్య, రైతు సంఘం నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, జి రాజశేఖర్ రెడ్డి ,రేపని తిరుపతయ్య, పిల్లి కొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తురక ఏడుకొండలు, డీకేఎం రఫీపేరు వేణు ,డి సోమయ్య ,ఏ వెంకటేశ్వర రెడ్డి ,జమ్ముల నాగరాజు,ఏఐటీయూసీ నాయకులు ఎస్కే కాసింతదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :


అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే  only soft copy

## 120 హామీలు నెరవేర్చిన జగన్ ను నమ్ముతారా?

### - 6 హామీలు కూడా నెరవేర్చని బాబును నమ్ముతారా?

### - ప్రజలకు తాటిపర్తి సూటి ప్రశ్న




అగ్ని న్యూస్,పెద్దారవీడు: 120 హామీలు నెరవేర్చిన జగన్ ను నమ్ముతారా, 6 హామీలు కూడా నెరవేర్చని చంద్రబాబును నమ్ముతారా అని యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు.మండల కేంద్రం పెద్దారవీడు లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలలో తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా పక్షపాతి అని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ మహిళలను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ దేశంలో మహిళా రుణాలను మాఫీ చేసిన ఘనత ఒక్క జగన్ కే సాధ్యమైందన్నారు. నాలుగో విడతగా మండలంలోని పొదుపు మహిళలకు 551గ్రూపులకు 5557 లబ్దిదారులకి రూ.3 కోట్ల 18 లక్షల 23 వేల 227 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపుడి వెంకట రెడ్డి,జెడ్పీటీసీ ఏరువ చలమ రెడ్డి,ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటరెడ్డి,ఎంపీడీవో రాజు కుమార్ , ఎమ్మార్వో కే. దాస్ , డిప్యూటీ ఎమ్మార్వో రాజేష్,వెలుగుఎపిఎం శ్రీనివాసులు , సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



అగ్ని న్యూస్,గిద్దలూరు: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారులు పోలింగ్ కేంద్రాల పరిశీలిస్తున్నారు. నగర పంచాయతీ పరిధిలోని వివేకానంద జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తహశీల్దార్ సిద్దార్థ్ పరిశీలించారు. విద్యుత్ ,తాగునీరు, మరుగు దొడ్లు ,తదితర సౌకర్యాలను ఆయన నగర పంచాయతీ కమిషనర్ వి,శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 18 సం. నిండిన వారికి ఆర్ఆర్ ప్యాకేజ్ ఇవ్వాలి

## - బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి




అగ్ని న్యూస్,మార్కాపురం: 18 సం. నిండిన వారికి ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని మార్కాపురం అసెంబ్లీ బీజేపీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశానికి వెలుగొండ ప్రాజెక్టు కొండంత అండ అని, పూర్తి చేయకుండానే జాతికి ఏ విధంగా అంకితం చేస్తారని కృష్ణారావు మండిపడ్డారు. బడ్జెట్లో నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని, రాబోయే ఎన్నికల వ్యూహమే అని విమర్శించారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నా మన్నారు. కేంద్ర ఇచ్చే నిధులను రాష్ట్రమే ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎం మోడీ బొమ్మ వేయకుండా వారి బొమ్మలే వేసుకుంటున్నారని విమర్శించారు. అదేవిధంగా మార్కాపురం కేంద్రంగా మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి చంద్రశేఖర్, ఎం లక్ష్మి, పి సుబ్బారావు, కోట శ్రీకాంత్, గాయం లక్ష్మిరెడ్డి, జీవీ రెడ్డి, కొప్పరపు రామనాథ్, వాసవి ప్రియ, ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జే ఈ ఈ మెయిన్స్ లో ప్రతిభ చాటిన కమలా విద్యార్థినీ ఆల్మాస్ భాను

అగ్ని న్యూస్,మార్కాపురం: గత నెలలో జరిగిన జే ఈ ఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలు మంగళవారం వెలువడగా, ఆ ఫలితాల్లో స్థానిక కమలా జూనియర్ కళాశాల లో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ షేక్ అల్మాస్ భాను 90.65 శాతం సాధించి పట్టణంలో ప్రథమ స్థానం లో నిలిచిందని కలాశాల ప్రిన్సిపల్ దేసు సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో శిక్షణ పొందుతున్న 45 మంది విద్యార్థులలో 31 మంది అర్హత సాధించారని ,4 గురు విద్యార్థులు 75 పర్సంటైల్ కు పైగా సాధించారని ఇంటర్ విద్యతోపాటు జే ఈ ఈ,నీట్ జాతీయ పోటీ పరీక్షలకు శిక్షణను మొదటి నుంచే బేసిక్స్ ను నేర్పించటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులకు ,అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తాటిపర్తి



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని పుచ్చకాయలపల్లి గ్రామానికి చెందిన మారంరెడ్డి గాలెమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతదేహాన్ని ఎర్రగొండపాలెం వైసిపి ని యోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారంరెడ్డి గాలెమ్మ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేసి అలాగే వైఎస్ఆర్ పార్టీ తరపున వారి కు టుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. ఆయనతోపాటు ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య యాదవ్, ఎస్. కొత్తపల్లి సర్పంచ్ వెన్న సంజీవ శివ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.




# ట్రాఫిక్ సమస్యపై అర్బన్ సి ఐ స్పెషల్ డ్రైవ్

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని కుమ్మరానికట్ట సెంటర్ , రైల్వే స్టేషన్ , వైఎస్ఆర్ సర్కిల్,ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై గిద్దలూరు పి ఎస్ సిబ్బందితో కలిసి అర్బన్ సీఐ సోమయ్య మంగళ వారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సోమయ్య తన సిబ్బందితో కలిసి పట్టణంలో పర్యటించి రోడ్డుపై వాహనా లు నిలుపరాదని హెచ్చరించారు.వ్యాపార సంస్థల ఎదుట ట్రాఫిక్ సమస్య సృష్టించేలా వాహనాలను నిలుప రాదని అన్నారు.పోలీసుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సమస్యల పరిష్కారా నికి సహకరించాలని అన్నారు.

# పిచ్చిగుంట్లపల్లి లో భవిషత్ గ్యారంటీ



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలం లోని గజ్జలకొండ పంచాయతీ పరిధిలోని పిచ్చి గుంట్ల పల్లె లో మంగ ళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కందుల విష్ణుష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వా జి రామాంజులరెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, గజ్జలకొండ నాయకులు సెనిగె నాసర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసిన కంభం ఎస్ఐ పులి రాజేష్




అగ్ని న్యూస్, కంభం: జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎస్పీ గా భాధ్యతలు చేపట్టిన పి.పరమేశ్వర రెడ్డి ని కంభం ఎస్సై పులి రాజేష్, మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కంభం మండలంలో క్రైమ్ రేట్ తగ్గించేలా విధులు నిర్వహించాలని, అలానే ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ పులి రాజేష్ కు సూచించారు.




## జిల్లా ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపిన గోవింద రెడ్డి

అగ్ని న్యూస్,ఒంగోలు: ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పరమేశ్వర్ రెడ్డిని ,రాష్ట్ర ఓసీ యూత్ అధ్యక్షులు గోవింద్ రెడ్డి మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాతో సత్కరించి జిల్లాలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ మంచి అధికారిక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## వచ్చే నెల 8 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో మార్చి 8 నుంచి 10వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై ఈవో చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వాసవి లో కలర్స్ డే



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని వాసవి విద్యానికేతన్ లో మంగళవారం కలర్స్, వెజిటబుల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు, శ్రీశైల దేవస్థానం దర్మకర్త డాక్టర్ చప్పల్లి కనకదుర్గ పాల్గొన్నారు. విద్యార్థులు పలు ఫలాల ప్లకార్డులు ప్రదర్శించారు. రంగులను తెలిపే కూరగాయలు,పండ్లు ప్రదర్శన చేశారు. ఆకుకూరలు,పండ్ల ప్రాముఖ్యతను డాక్టర్ కనకదుర్గ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కందెపు రంగయ్య, రంజిత్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జంకే కు శుభాకాంక్షలు తెలిపిన బాలుడు

అగ్ని న్యూస్,మార్కాపురం: ఏపీఐఐసి చైర్మన్ గా నియమితులైన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యులు జంకె వెంకట రెడ్డిని, వైఎస్సార్సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు తడికమల్ల బాల సుబ్బారావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం జంకె స్వగృహంలో ఆయనను కలిసిన బాలుడు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# పేద ప్రజలకు వరం సి యం రిలీఫ్ ఫండ్ - తాటిపర్తి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: పేద ప్రజలకు సి యం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రం పెద్దారవీడు లో మండలంలోని చట్లమిట్ట గ్రామానికి చెందిన గంజి సుబ్బారెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ 2 లక్షల చెక్కును,దోర్నాల కి చెందిన మరో మహిళకు 62000 రూపాయల చెక్ ను మంగళవారం ఆయన అందజేశారు.





V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL